- నాటోలో చేరకుంటే కాల్పుల విరమణ: పుతిన్
- జూలై 22న కేంద్ర బడ్జెట్?.. 3న ఆర్థిక సర్వే!
- కొవిడ్ అడ్వాన్స్ నిలిపివేత: ఈపీఎఫ్‌వో
- చార్‌ధామ్ దర్శనాలపై ఆంక్షల తొలగింపు
- ఆరెస్సెస్ చీఫ్‌తో సీఎం యోగి సమావేశం?

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శనివారం SATURDAY 15.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 352 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

శనివారం, సూర్యోదయం: 5-42, సూర్యాస్తమయం: 6-52. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 2-33 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి ఉదయం 8-14 వరకు, తదుపరి హస్త. వర్జ్యం: సాయంత్రం 5-41 నుంచి రాత్రి 7-29 వరకు. రాహుకాలం: ఉదయం 8-59 నుంచి ఉదయం 10-38 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-42 నుంచి ఉదయం 7-27 వరకు. అమృతకాలం తెల్లవారుజామున 4-27 నుంచి మర్నాడు ఉదయం 6-15 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• ముఖ్యమంత్రి ఇంటిముందు



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటి ముందు ధర్నాల పర్వం కొనసాగుతూనే ఉన్నది. మొన్న స్టాఫ్‌నర్సులు, ఏఈఈ అభ్యర్థులు ఆందోళన చేయగా, తాజాగా శుక్రవారం గురుకులాల్లో డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ధర్నాకు దిగారు. తమకు అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చారని, పోస్టింగ్ ఇవ్వలేదంటూ ధర్నా నిర్వహించారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ఎత్తేసినప్పటికీ పోస్టింగ్‌లు ఇవ్వడం లేదని వాపోయారు. గురుకుల అధికారులను సంప్రదిస్తే..ప్రభుత్వం అనుమతులు ఇస్తేనే పోస్టింగ్స్ ఇస్తామని చెప్తున్నారని అభ్యర్థులు పేర్కొన్నారు. ప్రభుత్వం తమకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

• ఉపముఖ్యమంత్రి ఇంటిముందు



డిప్యూటీ సీఎం నివాస ప్రాంగణం ప్రజాభవన్‌లో శుక్రవారం జరిగిన ప్రజావాణిలో ఒక యువతి కాంగ్రెస్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి కాళ్లమీద పడినతీరు నిరుద్యోగులను కదిలించింది. గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగానే గ్రూప్-2లో రెండు వేలు, గ్రూప్-3లో మూడు వేల చొప్పున పోస్టులు పెంచాలని ఆమె ప్రాధేయపడింది. అర్హత సాధించినవారిని గ్రూప్-1 మెయిన్‌కు 1:100 చొప్పున ఎంపిక చేయాలని కోరింది.

## కొలువులివ్వండి కాళ్మొక్తా!

**ప్రజావాణిలో కాంగ్రెస్ నేత కాళ్లపై పడిన యువతి**

- గ్రూప్-1 మెయిన్‌కు 1:100 నిష్పత్తిలో పిలవాలని వినతి
- గ్రూప్ 2, 3 పోస్టులు పెంచి నిరుద్యోగులను ఆదుకోండి
- హామీ ఇవ్వని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి
- ఇది రాకపోతే, మరో పరీక్ష రాసుకోండని ఉచిత సలహా › 2



• **నాడు రెచ్చగొట్టి.. నేడు పట్టించుకోరా?**

పోస్టుల సంఖ్య పెంచాలని ఉద్యోగార్థులు కాంగ్రెస్ నాయకుల కాళ్లు పట్టుకొనే పరిస్థితి రావడం దురదృష్టకరం. విపక్షంలో ఉన్నప్పుడు నిరుద్యోగులను రెచ్చగొట్టడం, అధికారంలోకి రాగానే విస్మరించటం కాంగ్రెస్‌కు అలవాటే. - హరీశ్

• పట్టపగలే పదిమంది ముందు హత్య



• అర్ధరాత్రి ఆరేండ్ల చిన్నారి అపహరింత



# అశాంతిలోకి తెలంగాణ

## రాష్ట్రంలో అదుపుతప్పిన శాంతిభద్రతలు.. పట్టపగలే హత్యలు, అఘాయిత్యాలు

- నారాయణపేట జిల్లాలో రైతు దారుణ హత్య
- ప్రాణహాని ఉందన్నా పట్టించుకోని పోలీసులు
- అందరూ చూస్తుండగా కొట్టిచంపిన ప్రత్యర్థులు
- హైదరాబాద్‌లో నడిరోడ్డుపై యువకుడి హత్య
- పట్టపగలే ఇంట్లో చొరబడి మహిళ గొంతుకోత
- కాంగ్రెస్ నేతలు, ఎస్సై 'లాకప్‌డెత్' బెదిరింపులు
- పాలమూరులో ఆత్మహత్య చేసుకున్న బీజేపీ నేత

### ఆరేండ్ల బాలికపై లైంగికదాడి, హత్య

తల్లి పక్కన నిద్రిస్తుండగా ఎత్తుకెళ్లి అఘాయిత్యం › 10

సుల్తానాబాద్‌లో దారుణం

పోక్సో కేసు పెట్టండి: సీఎం

రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయి. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు గడిచిన 24గంటల్లోనే అనేక నేరాలు, ఘోరాలు చోటుచేసుకోవడం శాంతిభద్రతల దుస్థితికి అద్దంపడుతున్నది. భూ వివాదం కారణంగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో పట్టపగలు ఓ వ్యక్తిని ఐదారుగురు కలిసి కర్రలతో కొట్టి చంపడం కలకలం సృష్టించింది. తనకు ప్రాణహాని ఉందని పది రోజుల ముందే చెప్పినా పోలీసులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తున్నది. ఈ దారుణాన్ని వీడియో తీసిన కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. చూసిన నెటిజన్లంతా 'తెలంగాణలో పోలీసు వ్యవస్థ ఉన్నదా? లేదా?' అంటూ ప్రశ్నలవర్షం కురిపిస్తున్నారు. పౌరసమాజం ప్రశ్నించడంతో స్పందించిన పోలీసు ఉన్నతాధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఊట్కూర్ ఎస్సై శ్రీనివాసులును సస్పెండ్ చేశారు. పాతకక్షల కారణంగా హైదరాబాద్‌లో నడిరోడ్డుపై ఓ యువకుడిని కత్తులతో పొడిచి చంపడం, నగరంలోనే మరోచోట ఫైనాన్స్ వ్యవహారంలో ఇంట్లోకి చొరబడి ఓ వివాహిత గొంతుకోసి చంపడం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో నిద్రిస్తున్న ఆరేండ్ల బాలికను ఎత్తుకెళ్లి ఓ కామాంధుడు లైంగికదాడి చేసి చంపడం రాష్ట్ర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతిలో పడేసింది.

# 2 వేల పోస్టులు బ్యాక్‌లాగ్!

- గురుకుల పోస్టులపై మలి ఎంపికకే సర్కారు మొగ్గు
- ఇప్పటికే 4 వేల అదనపు పోస్టులు మంజూరు
- కొత్త నోటిఫికేషన్‌తో అన్నీ నింపే యోచనలో సర్కారు
- గురుకులాల వెయిటింగ్ జాబితాపై అందుకే మౌనం

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): గురుకులాల పోస్టుల్లో భారీగా బ్యాక్‌లాగ్‌లు ఏర్పడే అవకాశం ఉన్నా, మరోవైపు అభ్యర్థులు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం పెడచెవిన పెడుతున్నది. తన పంతాన్నే నెగ్గించుకునేందుకు ముందుకు సాగుతున్నది. సొంత పేరు కోసం మళ్లీ నోటిఫికేషన్ ఇచ్చి తన హయాంలో భర్తీ చేసే కలరింగ్‌కు ప్రాధాన్యమిస్తున్నది. రీలింక్విష్‌మెంట్ విధానం లేకుండానే గురుకుల పోస్టులన్నీ భర్తీ చేసేందుకే సర్కారు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తున్నది. ఇప్పటికే అనుమతి పొందినా భర్తీచేయని పోస్టులతోపాటు, తాజా భర్తీలో బ్యాక్‌లాగ్‌గా పోస్టులన్నింటినీ కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలనే యోచనలో ఉన్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే అభ్యర్థుల డిమాండ్‌పై సర్కారు మౌనం వహిస్తున్నదని విద్యావేత్తలు తేల్చి చెప్తున్నారు. అదీగాక ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రావడంతోనే ఆయా సొసైటీలు ట్రిబ్ కొత్తగా అలాట్ చేసిన అభ్యర్థులకు పోస్టింగులు ఇచ్చే ప్రక్రియను చేపట్టేందుకు సిద్ధమైనట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో 9 క్యాటగిరీల్లో పీజీటీ, టీజీటీ, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, టీజీటీ స్కూల్ లైబ్రేరియన్, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ పోస్టులు కలిపి మొత్తంగా 9,210 పోస్టుల భర్తీ ప్రక్రియను తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) చేపట్టింది. ఇప్పటికే ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ పోస్టులకు మినహా మిగిలిన అన్ని పోస్టులకు సంబంధించి 1:1 జాబితాలను సైతం ప్రకటించింది. గత ఫిబ్రవరిలోనే ఆయా అభ్యర్థులను సొసైటీల వారీగా కేటాయిస్తూ › 12వ పేజీలో

### పండితులు, పీఈటీల అప్‌గ్రేడ్‌కు గ్రీన్‌సిగ్నల్

పదోన్నతులను వ్యతిరేకిస్తూ వేసిన కేసు కొట్టివేత › 2

హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు

గ్రూప్-2 దరఖాస్తుల్లో

### 'ఎడిట్ ఆప్షన్'

వివరాల సవరణకు చాన్స్ › 3

16 నుంచి 20 వరకు గడువు

### ఐసెట్ ఫలితాల్లో అమ్మాయిల హవా

91.92 శాతం ఉత్తీర్ణత

టాపర్లుగా మునీబుల్లా హుస్సేన్, భరత్, లాస్య › 3

### మెదక్‌లో వడగండ్ల వాన

పలు జిల్లాల్లో వర్షాలు › 2

మరో 3 రోజులు ఇదే స్థితి



## చింపేయండి.. తిరిగివ్వండి.. అతికించండి!

కేసీఆర్ పేరు ఉన్న పాఠ్యపుస్తకాలపై పూటకోరీతిన విద్యాశాఖ ఆదేశాలు

ముందు పేజీని కట్ చేసి, కవర్ పేజీ వెనుక అతికించాలని తాజాగా సూచన

పాఠ్యపుస్తకాల వ్యవహారంలో ఇద్దరు అధికారులపై ప్రభుత్వం బదిలీ వేటు

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): తెలుగు పాఠ్యపుస్తకాల ముందుమాటలో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సహ పలువురు మాజీ మంత్రుల పేర్లను తొలగించే విషయంలో విద్యాశాఖ పూటకో రీతిన ఆదేశాలివ్వడం గందరగోళానికి దారితీసింది. పాఠ్యపుస్తకాల్లో కేసీఆర్, మాజీ మంత్రుల పేర్లు ఉన్న విషయం తెలియగానే తొలుత ఆ పేజీని చింపివేయాలని మౌఖిక ఆదేశాలిచ్చారు. దీంతో పలు జిల్లాల్లో ఆయా పేజీలను చింపివేశారు. ఆ తర్వాత గురువారం డీఈవోలకు ఇచ్చిన ఆదేశాల్లో 1-10 తరగతుల తెలుగుభాషా › 2వ పేజీలో




## నీట్ విద్యార్థులతో బేరసారాలు!

10లక్షల చొప్పున 27 మందితో ఒప్పందం

గుజరాత్‌లోని గోద్రాలో పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్ సహ ఐదుగురి అరెస్టు

**సీబీఐ దర్యాప్తుపై మీ స్పందనేంటి?**

నీట్-యూజీ పరీక్షలో అక్రమాలపై కేంద్రం, ఎన్టీఏకు సుప్రీంకోర్టు ప్రశ్న › 7

2 వారాల్లోగా తెలియజేయాలని ఆదేశం

# సామాన్యుడిపై ధరాఘాతం

**భారీగా పెరిగిన కూరగాయల ధరలు**

- 15 రోజుల్లో 60% మేర పెరుగుదల
- రెండింతలైన ఉల్లి, టమాటా రేట్లు
- స్థానికంగా 20% తగ్గిన ఉత్పత్తులు

**15 నెలల గరిష్ఠానికి టోకు ద్రవ్యోల్బణం**


హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): వేసవి రాగానే కూరగాయల ధరలు పెరగడం.. వర్షాకాలం మొదలు కాగానే తగ్గటం మామూలే. కానీ ఈ ఏడాది అందుకు విరుద్ధంగా కనిపిస్తున్నది. ఎండాకాలంలో ధరలు అంతంత మాత్రంగానే పెరిగినా వర్షాకాలం మొదట్లో రేట్లు అమాంతం కొండెక్కాయి. ఈ విపరీత పరిస్థితి సామాన్యులకు భారంగా మారింది. ప్రస్తుతం దాదాపు కూరగాయలన్నీ కిలో రూ.80 వరకు పలుకుతున్నాయి. కేవలం 15 రోజుల వ్యవధిలోనే ఉల్లి, టమాట సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. మే నెల మూడో వారంలో కిలో రూ.20 పలికిన ఉల్లి.. ప్రస్తుతం రూ.50కి చేరింది. ఇక, టమాటా ధర కూడా రెండింతలు పెరిగి, ప్రస్తుతం కిలో రూ.50కిపైగా పలుకుతున్నది. ఇక వంకాయలు, బీన్స్, క్యారట్ ఇతర కూరగాయలతో › 7వ పేజీలో



• **అందుకే పెరిగింది!**

'2024 మే నెలలో ఆహార పదార్థాలు, ఆహార ఉత్పత్తుల తయారీ, ముడి చమురు, సహజ వాయువు, నూనెల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఈ ప్రభావం నిత్యావసరాలు, కూరగాయలపై పడింది. ఫలితంగా టోకు ద్రవ్యోల్బణం 2.61 శాతానికి పెరిగింది.

- కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ







### అరుంధతీ రాయ్‌పై ఉపా చట్టం

ప్రాసిక్యూషన్‌కు అనుమతిచ్చిన ఢిల్లీ ఎల్జీ

14 ఏండ్ల కిందటి ప్రసంగంపై కేసు › 7




### స్థానిక ఎన్నికలు ఇప్పట్లో కష్టమే!

ఉలుకూపలుకూలేని రాష్ట్ర ప్రభుత్వం

హైకోర్టులో జూలై 2న కేసు విచారణ

ప్రభుత్వ అఫిడవిట్‌కు కోర్టు ఆదేశం

న్యాయస్థానం నిర్ణయమే కీలకం



› 12

### టీఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా ముజీబ్ హుస్సేనీ

ఏకగ్రీవంగా ఎన్నుకొన్న సంఘం రాష్ట్ర కార్యవర్గం

సకల జనుల సమ్మెలో ముజీబ్ కీలక భూమిక › 12

